క్లుప్తంగా

కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

తిరుపతి అలిపిరి: తిరుపతి కోదండరామ స్వామి ఆలయంలో ఈ నెల 20 నుంచి 28 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించను న్నారు. ఉత్సవాల పోస్టర్లు, బుక్ లెట్లను శని వారం టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఆవిష్కరిం చారు. ఆలయంలో 17న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 19న అంకురార్పణ నిర్వహిం చనున్నారు. 30 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు శ్రీరామ నవమి ఉత్సవాలు, ఏప్రిల్ 3 నుంచి 5 వరకు తెప్పోత్సవాలు జరగనున్నాయి.

కార్మిక ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎంపిక

తిరుపతి కల్చరల్: ఏపీ వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ తిరుపతి జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎంపిక చేసినట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాక్రిష్ణ తెలిపారు. గూడూరులో జరిగిన తిరుపతి జిల్లా మహాస భల్లో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడిగా కె.రాధాక్రిష్ణ, అధ్యక్షుడిగా మునీంద్ర, ప్రధాన కార్యదర్శిగా సర్దార్ శివ, కోశాధికారిగా డి.సరిత, ఉపాధ్యక్షులుగా ముద్దుకృష్ణ, తరుణ్, నజీర్, సహాయ కార్యదర్శులుగా ఎం.శ్రీ నివాసులు, మణి, పి.మురళి, చాంద్‌బాషా, ఎనిమిది మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకు న్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శని వారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బాలికలకు గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

రామచంద్రాపురం: మండలంలోని పాఠశా లల్లో చదువుతున్న బాలికలకు శనివారం గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా విద్యార్థినులకు విద్యాశాఖ రూపొం దించిన వీడియోలను చూపించారు. అనం తరం టీనేజ్‌లో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలు, ఆరోగ్యకర మైన ఆహారపు అలవాట్లను వివరించారు.

పార్థసారథికి డాక్టరేట్



తిరుపతి ఎడ్యుకేషన్ : ఎస్వీయూ బయో కెమిస్ట్రీ పరిశోధక విద్యార్థి చింతిర్ల పార్థసారథికి ఎస్వీయూ డాక్టరేట్ అందజేసింది. ఆయన సీనియర్ ప్రొఫెసర్ సీహెచ్.అప్పారావు పర్యవేక్షణలో బయోకెమికల్ స్టడీస్ ఆఫ్ ది యాంటీ డయాబెటిక్ యాక్టివిటీ ఆఫ్ కుమినిక్ యాసిడ్ ఇన్ ఎస్‌టీజెడ్ ఇన్‌డ్యూస్డ్ డయాబెటిక్ ర్యాట్స్ అనే అంశంపై పరిశోధన చేశారు.

చైతన్యంతోనే మహిళా సాధికారత

తిరుపతి కల్చరల్: చైతన్యంతోనే మహిళా సాధి కారత సాధ్యమని తుడా కార్యదర్శి లక్ష్మి తెలి పారు. రాస్ సేవా సమితి ఆధ్వర్యంలో శని వారం పొదుపు సంఘాల సభ్యులు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆమె మాట్లా డుతూ ప్రతి ఇంట్లోనూ మహిళ విద్యావంతురా లైతే ఆ ఇల్లు చైతన్యవంతమై అభివృద్ధి చెందు తుందన్నారు. రాస్ ప్రధాన కార్యదర్శి వెంకట రత్నం, రాస్ సంచాలకుడు నాగరాజు మాట్లా డుతూ మహిళలు కుటుంబంలో కీలకమని, కోపం, ఆవేశం తగ్గించుకోవాలని తెలిపారు.

రత్నంలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్



నమూనాలను తిలకిస్తున్న సందర్శకులు

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి కేశవాయనగుం టలోని రత్నం గ్లోబల్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. 1 నుంచి 9వ తరగతి విద్యార్థులు రూపొందిం చిన సోలార్ ఎనర్జీతో వ్యవసాయం, వర్షపు నీటితో ఇంటి వద్దే విద్యుత్ తయారీ, భూకం పాలను గుర్తించే అధునాతన పద్ధతులు, డ్రోన్లు తదితర నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఎన్.రవి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చంద్రగిరి: ఏ.రంగంపేటలో శనివారం ఏర్పా టు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పం దన వచ్చింది. తిరుపతి సంకల్ప ఆస్పత్రి వైద్యులు 350 మందికి పరీక్షలు చేసి రూ.25 వేల మందులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ భోస్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరో గ్యం కోసం ప్రముఖ ఆస్పత్రుల వైద్యులతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అనంత్ నాగ్, వైద్యులు శివప్రసాద్, వాణి రెడ్డి, డైరెక్టర్ సోమశేఖర్ బం డ్ల, మార్కెటింగ్ మేనేజర్ ఆసిఫ్ పాల్గొన్నారు.

వేగంగా మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం

తిరుపతి తుడా: మాస్టర్ ప్లాన్ రోడ్లను త్వరితగ తిన పూర్తి చేసి అనుకున్న సమ యానికి అందు బాటులోకి తీసుకువస్తామని మున్సిపల్ కార్పొ రేషన్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ఆమె శనివారం మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులపై టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ రోడ్లకు స్థలాలు ఇచ్చిన వారికి త్వరగా టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని, లీగల్ సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవికుమారి, సిటీ ప్లానర్లు బాల సుబ్రహ్మణ్యం, షణ్ముగం, శారదాంబ, సాయిలీల, జగదీష్ రెడ్డి, ధర్మరాజు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీల అక్రమ దందా

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధర లతో సామాన్యుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరను అంతకంతకూ పెంచుతూ మరింత భారం మోపుతోంది. దీనికితోడు గ్యాస్ ఏజెన్సీలు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ రూ.లక్షల్లో దోచుకుంటున్నాయి. ఇదేమని ప్రశ్నిస్తున్న వినియోగదారులతో డెలివరీ బాయ్స్ వాగ్వాదానికి దిగుతున్నారు.



- సిలిండర్ డెలివరీపై రూ.30 నుంచి రూ.60 అదనపు వసూలు
- ప్రశ్నించిన వారితో వాగ్వాదానికి దిగుతున్న వైనం
- అంతా తెలిసినా పట్టించుకోని అధికారులు

చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో 9 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. వీటి పరిధిలో 87,348 డొమెస్టిక్, 266 కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయి. నెలకు సుమారు 35,944 డొమెస్టిక్, 2,264 కమర్షియల్ సిలిండర్లను వినియోగదారులకు డెలివరీ చేస్తున్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.1,139లుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణ యించింది. ఇందులోనే సిలిండర్ డెలివరీ చేసేందుకు చార్జీ కూడా ఉంటుంది. బాయ్స్ మాత్రం ఒక్కో సిలిం డర్‌పై సుమారు రూ.50 నుంచి రూ.60 వరకు అదనం గా వసూలు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తున్న వినియోగదారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇం టి వద్దకు వచ్చి సిలిండర్ ఇచ్చినందుకు ఇవ్వాల్సిం దేనని బలవంతం చేస్తున్నారు. ఈ లెక్కన గ్యాస్ ఏజె న్సీలు వినియోగదారుల నుంచి నెలకు రూ.17,98 లక్ష లను అదనంగా దోచేస్తున్నాయి.

టార్గెట్ తప్పనిసరిగా చేయాల్సిందే

డెలివరీ బాయ్స్‌కు ఏజెన్సీలు అదనపు వసూళ్లపై టార్గెట్లు ఇస్తున్నట్లు సమాచారం. అలా చేయని వారిని పని నుంచి తొలగిస్తామని చెబుతున్నట్లు తెలిసింది. సిలిండర్‌పై వసూలు చేసే రూ.50లలో ఏజెన్సీలకు రూ.35లు చేరుతున్నట్లు తెలుస్తోంది. అదనంగా వసూలు చేస్తున్న నగదుకు ఎలాంటి రశీదులు ఇవ్వరు. అక్రమ వసూళ్లను నియంత్రించా ల్సిన సివిల్ సప్లయిస్ అధికారులు తమకు పట్టనట్టు మీనమేషాలు లెక్కిస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఏజెన్సీలు రెచ్చిపోతు న్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందిం చి చర్యలు తీసుకుని బ్లాక్ దందాను అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



కూలి పనులు చేసుకునే మాకు పెరిగిన వంట గ్యాస్ ధరలు గుదిబండలా మారాయి. డెలివరీ బాయ్స్ అదనంగా రూ.50లు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడిగితే అది అంతే అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

– దేవి, కాశిపెంట్ల, చంద్రగిరి మండలం

అన్నీ తెలిసినా మౌనం ఎందుకు?



అన్నీ తెలిసినా అధికారులు మౌనం పాటిస్తున్నారు. పెరిగిన ధరలతో ఇబ్బందులు పడు తున్న దిగువ మధ్య తరగతి వాళ్ల దగ్గర ముక్కుపిండి వసూ ళ్లకు పాల్పడుతున్నారు. ప్రశ్నిస్తే దురుసుగా సమా ధానాలు చెబుతున్నారు.

– వనిత, లింగనపల్లి, పాకాల మండలం

లైసెన్సు రద్దు చేస్తాం

ప్రభుత్వం నిర్దేశించిన మేరకే గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు అందిం చాలి. ఎవరైనా అదనంగా అడిగితే నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చు. జేసీ, డీఎస్ఓ ఆదేశాలతో విచారించి గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేస్తాం.

– యుగంధర్, సివిల్ సప్లయిస్ డీటీ

లింగ వివక్షను రూపుమాపాలి

తిరుపతి ఎడ్యుకేషన్ : భారతీయ సనాతన ధర్మంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, నేటి ఆధునిక యుగంలో మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాల్లోనూ ప్రతిభ చూపుతున్నారని పద్మావతి మహిళా వర్సిటీ వీసీ (ఎఫ్ఏసీ) కె.రాజా రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా శనివారం మహిళా వర్సిటీ సెంటర్ ఫర్ ఉమెన్ సేఫ్టీ, మహిళా అధ్యయన కేంద్రం, దిశా పోలీస్ స్టేషన్ సంయుక్తంగా పవర్ వాక్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని వీసీ రాజారెడ్డి, రిజిస్ట్రార్ రజనీ జెండా ఊపి ప్రారంభించారు. వీసీ మాట్లా డుతూ మహిళలు ఇప్పటికీ లింగ వివక్షతో అనేక అవరోధాలు, అడ్డంకులు ఎదుర్కొంటున్నారని తెలి పారు. సమ సమాజ స్థాపనలో విద్యార్థులు కీలక



పవర్ వాక్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

పాత్ర పోషించాలని, స్త్రీ, పురుషుల సమానత్వం తోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సెంటర్ ఫర్ ఉమెన్ సేఫ్టీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీతాకు మారి, మహిళ అధ్యయన కేంద్రం ఇన్‌చార్జ్ హెడ్ నీరజ, ప్రొఫెసర్లు అనూరాధ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

తిరుపతి తుడా: ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాల ని ఆటో స్టాండ్లు, తోపుడు బండ్ల నిర్వాహకులకు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి సూచించారు. ఆయన శనివారం కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వ ర్లుతో కలిసి ఆటో స్టాండ్, తోపుడు బండ్ల నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పర్యటిం చారు. స్విమ్స్ కూడలి వద్ద వాహనాల రాకపోకల తోపాటు పాదచారులకు ఇబ్బందులు లేకుండా ఆటో స్టాండ్ నిర్వహణ, తోపుడు బండ్ల వ్యాపారాలని అను వైన స్థలం కోసం పరిశీలించారు.

చంద్రబాబు అభివృద్ధి గ్రాఫిక్స్‌కే పరిమితం

తిరుపతి కల్చరల్: చంద్రబాబు చేసిన అభివృద్ధి పేపర్లు, గ్రాఫిక్స్‌కే పరిమితమని తెలిసినా ఎల్లో మీడియా విషపు రాతలతో తప్పుడు ప్రచారం చేస్తూ బాబుకు వంతన పాడడం దుర్మార్గమని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఆర్ఏ.అజయ్‌కుమార్ ధ్వజమెత్తారు. ఆయన శని వారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తొలి రెండేళ్లు కరోనా సంక్షోభం వచ్చిందని తెలిపారు. అయినా ప్రజల సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్ధి అనేక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై తప్పుడు ప్రచారం చేసిన ఎల్లో మీడియా నిన్న విశాఖలో జరి



మాట్లాడుతున్న ఆర్ఏ.అజయ్‌కుమార్

గిన పారిశ్రామిక సమ్మిట్‌పై ఏమి సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. పారిశ్రామిక సమ్మిట్‌తో రూ.13 లక్షల కోట్లు పెట్టుబడులు రావడమే కాకుం డా 6 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కే దిశగా నడిసిందన్నారు. బాబు అనుకూల మీడియా రాసే తప్పుడు రాతలను ప్రజలు నమ్మరన్న విష యాన్ని గుర్తించాలన్నారు. సమావేశంలో వంశీ, చల్లా, ఉదయ్‌కిషన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థ పురోగతికి కృషి



పురస్కారం అందుకుంటున్న ఎల్ఐ తులసీప్రసాద్

పాకాల : విద్యుత్ సంస్థ పురోగతికి ప్రతి ఉద్యోగీ చిత్తశుద్ధితో పనిచేయాలని విద్యుత్ శాఖ తిరుపతి రూరల్ ఈఈ ఎస్.వాసురెడ్డి తెలిపారు. పాకాల విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో శనివారం లైన్‌మన్ దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్థలో పనిచేసే ప్రతి ఫీల్డ్ ఉద్యోగీ చిత్తశుద్ధితో అం కితభావంతో పని చేయాలని, అప్పుడే సంస్థ సేవలు ప్రజలకు మరింతగా చేరువగా ఉంటాయ న్నారు. బకాయిలు వసూలుపై శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవలు చేసిన ఎల్ ఐ, ఎల్ఎం, ఏఎల్ఎంలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. సమావేశంలో పాకాల డీఈఈ పి.న రేంద్ర, ఏఈలు జనార్దనరావు, ప్రశాంత్, ఏఏఓ నాగేంద్ర, ఎల్ఐలు తులసీప్రసాద్, మనోహర్ పాల్గొన్నారు.

బాధితులకు భరోసా ఏదీ?

- గుండు కొట్టించి, సైలెన్సర్‌తో కాల్చి దాడి
- బాధితులకు బెదిరింపులు
- కేసు నమోదు చేయని పోలీసులు

చంద్రగిరి: తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఆమెను తీసుకెళ్లిపోవడంతో మనోవేదన చెందిన భర్త సోషల్ మీడియాలో రిప్ అంటూ పోస్టు పెట్టాడు. దీనికి భార్య ప్రియుడు, అతని స్నేహి తులు భర్తను చిత్ర హింసలకు గురి చేసిన విషయం విదితమే. ఈ విషయం వెలుగులోకి వచ్చి రెండు రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోకపో వడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బాధితు లకు భరోసా ఏదీ అంటూ నిలదీస్తున్నారు.

వంశీ జాడెక్కడ?

ఏ.రంగంపేటకు చెందిన బాధితుడు వంశీ శుక్ర వారం సాయంత్రం వరకు ఇంటి వద్దనే ఉన్నాడు. అతనిపై జరిగిన దాడి వీడియోలు వైరల్ కావడంతో కనిపించకుండా పోయాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం అర్ధరాత్రి ఇంటి వద్దకు వచ్చి తమ కుమారున్ని తీసుకెళ్లినట్లు అంధు రాలైన తల్లి రాణి చెబుతోంది. ఇప్పటి వరకు తన కుమారుడి ఆచూకీ తెలియలేదని, ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోందని ఆమె కన్నీటిపర్యంతమవుతోంది. 'మీ బిడ్డకు జరిగిన అన్యాయంపై మాతో వచ్చి కాగి తంపై సంతకం చేస్తే మీకు న్యాయం చేస్తాం' అని వారు తమకు చెప్పారని వంశీ తల్లిదండ్రులు చెబుతున్నారు. తమపై ఫిర్యాదు చేస్తే బెయి ల్‌పై బయటకు వచ్చి మీ అంతు చూస్తామం టూ నిందితులు బెదిరింపులకు పాల్ప డినట్లు సమాచారం.



మాట్లాడుతున్న బాధితుడి తల్లి రాణి

కేసు నమోదు చేయని పోలీసులు

సంచలంగా మారిన ఘటనలో పోలీసులు ఇంత వరకు కేసు నమోదు చేయకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. నిందితులుగా ఆరోపణలు ఎదు ర్కొంటున్న వారు బహిరంగంగా చక్కర్లు కొడుతుంటే ప్రజలు సైతం విస్మయం చెందుతున్నారు. తమకు ఫిర్యాదు అందకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు చెబుతున్నారు. పత్రికలు, టీవీ చానళ్లలో వచ్చిన వార్తల ఆధారంగా సుమోటో కేసు నమోదు చేయాలని ప్రజల నుంచి వినిపిస్తున్న మరో వాదన. అజ్ఞాతంలో ఉన్న బాధితుడు లేదా తల్లిదం డ్రులు ఫిర్యాదు చేస్తే కాని కేసు ముందుకు నడిచే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఏది ఏమైనా దుండగులు దారుణానికి ఒడిగట్టక ముందే వారిపై చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై సీఐ ఓబులేశు వివరణ ఇస్తూ బాధితుల ఫిర్యాదు మేరకు నిందితులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కోర్టు భవనాల నిర్మాణానికి సహకరించాలని వినతి



జస్టిస్ మానవేంద్ర నాథ్ రాయ్‌ని సన్మానిస్తున్న న్యాయవాది సుదర్శన రావు

తిరుపతి లీగల్ : తిరుపతి కోర్టు ఆవరణలో నూతన భవనాల నిర్మాణానికి సహకరించాలని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, తిరుపతి సీనియర్ న్యాయవాది గల్లా సుదర్శనరావు కోరారు. వారు శనివారం అమ రావతిలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ మాన వేంద్రనాథ్ రాయ్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తిరుపతిలో ప్రస్తుత భవనాలు చాలీ చాలకుండా వున్నాయని, వీటితో న్యాయవా దులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన ఆరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం గోడలు తొల గించాలని కోరారు. అనంతరం జడ్జిని గల్లా సుదర్శ నరావు శాలువతో సన్మానించారు.

చట్టాలపై అవగాహనకే వారోత్సవాలు

తిరుపతి లీగల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి శనివారం నుంచి 11వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు తెలిపారు. ఆయన శనివారం తిరుపతి మూడో అద నపు జిల్లా జడ్జి కోర్టు హాల్‌లో న్యాయ సేవా ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లతో సమావేశ మయ్యారు. ఆయన మాట్లాడుతూ న్యాయసేవా ప్యానల్ న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు సం యుక్తంగా మహిళలు, కళాశాలలు, ఇండస్ట్రియల్ ఏరి యాల్లో విద్యార్థినులు, మహిళా ఉద్యోగులకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పి స్తారని పేర్కొన్నారు. వారోత్సవాల్లో నిర్వహించే సమావేశా లు, న్యాయ విజ్ఞాన సదస్సులను ప్రచురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు.

టౌన్ క్లబ్ కూడలి వద్ద ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు

తిరుపతి తుడా: తిరుపతి నగరం టౌన్ క్లబ్ వద్ద ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలకు ఎంతో ఉపశ మనం లభిస్తుందని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఆయన శనివారం కార్పొరేటర్లతో కలిసి టౌన్ క్లబ్ కూడలి వద్ద పర్యటించారు. ఫ్రీ లెఫ్ట్ సాధ్యాసాధ్యాలను పరిశీలిం చారు. టౌన్ క్లబ్ నిర్వాహకులతో చర్చించి ఫ్రీ లెఫ్ట్‌కు కొంతమేర స్థలం ఇవ్వాలని టౌన్ క్లబ్‌ను కోరారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. టౌన్ క్లబ్ వద్ద ఫ్రీ లెఫ్ట్ అనివార్యంగా మారిందన్నారు. అవసరమైన స్థలాన్ని ఇచ్చేం దుకు టౌన్ క్లబ్ నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పుల్లూరు అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టౌన్ క్లబ్ కూడలి వద్ద పరిశీలన చేస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

ఫ్రెషర్స్ డే



విద్యార్థుల ఈలలు, కేకలు దద్దరిల్లాయి. కేరింతలు మార్మోగాయి. ఎస్వీ వెట ర్నరీ యూనివర్సిటీ ఉద్భవ–2023 ఫ్రెషర్స్‌డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నృత్యాలతో విద్యార్థులు అదరగొట్టారు. – తిరుపతి ఎడ్యుకేషన్

తిరుచ్చిపై కల్యాణ వెంకన్న చిద్విలాసం




తిరుచ్చిపై ఊరేగుతున్న కల్యాణ వెంకన్న

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంక టేశ్వరస్వామి శనివారం సాయంత్రం తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. తెల్లవారిజా మున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేశారు. అనంతరం విశేషంగా అలంక రించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఊంజల్ సేవను కనుల పండువగా చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్న తిరుచ్చి వాహనం పై ఆశీనులై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిపై లోకేష్ విమర్శలు తగదు

తిరుపతి మంగళం : ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగు తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నారా లోకేష్ విమర్శించడం తగదని టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 14 ఏళ్లు సీఎం గా పనిచేసిన చంద్రబాబునాయుడు ప్రజలకు ఏమి చేశాడో లోకేష్ చెప్పాలని నిలదీశారు. దమ్ముంటే కుప్పంలో మీరు చేసిన అభివృద్ధి, పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరో రాసి ఇచ్చే స్క్రిప్టులను చదివే లోకేష్ కూడా పెద్దిరెడ్డిని విమర్శించడం మన రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యమ న్నారు. పాపాల పెద్దిరెడ్డి అని లోకేష్ మాట్లాడడం తగదని, పాపాలు చేయడం చంద్రబాబుకు తెలిసినం తగా మరెవ్వరికి తెలియదని పేర్కొన్నారు. జిల్లాలో మం త్రి పెద్దిరెడ్డి చేసిన అభివృ ద్ధిని తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. మంత్రి పెద్దిరెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా సాక్ష్యాత్తు వెంకటేశ్వరస్వామి తల్లి వకుళామాత ఆలయాన్ని నిర్మించారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిపై మరోసారి విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదు ర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



పోకల అశోక్‌కుమార్

ఎస్వీ ఆయుర్వేద విద్యార్థినికి ఉత్తమ శోధపత్ర పురస్కారం

తిరుపతి అలిపిరి: ఉత్తమ శోధపత్ర పురస్కారం పొం దిన ఎస్వీ ఆయుర్వేద కళాశాల విద్యార్థిని డాక్టర్ టి.సి రిగీతను టీటీడీ జేఈవో సదాభార్గవి శనివారం అభి నందించారు. ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు రాజ స్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని రాష్ట్రీయ ఆయుర్వేద సం స్థాన్ మానిత విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆయు ర్వేద ఔషధోత్పత్తి శాస్త్రానికి సంబంధించి అంతర్జా తీయ సదస్సు జరిగింది. ఇందులో ఎస్వీ ఆయుర్వేద కళాశాలలోని రసశాస్త్ర బైషజ్య కల్పన విభాగానికి చెం దిన పీజీ రెండో సంవత్సరం విద్యార్థిని డాక్టర్ టి.సిరి గీత పాల్గొన్నారు. కోవిడ్–19 మహమ్మారి నివారణకు ఆయుర్వేద ఔషధాలు అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించారు. ఇందుకు గాను ఉత్తమ శోధపత్ర పుర స్కారం అందుకున్నారు. ఈ క్రమంలో డాక్టర్ టి.సిరిగీ తను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.మురళీకృష్ణ, విభా గాధిపతి డాక్టర్ దుర్గ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌బాబు తదితరులు అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న జేఈవో సదా భార్గవి

ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న తల్లిదండ్రులు

చంద్రగిరి: స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం సైన్స్‌డేను పురస్కరించుకుని నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. విద్యార్థులు 450కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శిం చారు. పాఠశాల చైర్మన్ హితేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సోలార్ రూఫింగ్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, గ్యాస్ లీక్ డిటెక్టర్, సోలార్ వాటర్ హీటర్ వంటి ప్రదర్శనలు చేపట్టారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థుల ప్రాజెక్టులను జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసు కెళతామన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజే శారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE OF TIRUPATI

E.A.NO: 129/2022
O.E.P.NO: /2022 O.S.NO:633/ 2010

C.Niranjan Kumar.... Petitioner /D.Hr.
Vs.
G.Perindevi (Died) and others ......Respondents/J.Drs.

UNDER SECTION 50 NOTICE TO THE RESPONDENTS / J.Drs

To,

J.Dr.No.2 - G.Kavitha, W/O B.Haribabu, Residing atD.NO.4-3-362/A, Giripuram, TIRUPATI, Tirupati Urban Mandal, Chittoor Dirstrict.

J.Dr.No.3 G.Jayalakshmi, D/O Late G.Perindevi, Residing at D.NO. 4-2-2289, Sarojini Divi Road, **TIRUPATI**, Tirupati Urban Mandal, Chittoor Dirstrict.

J.Dr.No.4- G.Jayanthi, D/O Late G.Perindevi, Residing at D.NO. 4-2-2289,Sarojini Divi Road,**TIRUPATI**, Tirupati Urban Mandal, Chittoor Dirstrict.

Please take Notice that the Decree holder filed the E.A. against you, the JDr.2 to J.Dr.4 as the legal heirs of the deceased first JDr. as J.Dr.No.2 to J.Dr.N0.4 and the matter is posted for your appearance before this Hon'ble court on **29-03-2023 at 10.30 a.m.** please be present either in person or through your counsel. In the event of your failure, the matter will be decided exparte.

M.MUNIRAJA
Advocate for Decree Holder
Tirupati

ఆరోగ్యమే మహాభాగ్యం

తిరుపతి తుడా: శ్రీ రాళ్లపల్లి రాఘవ చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్డిరెడ్డి కాలనీ శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిట ల్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం గా ఉండేందుకు అవసరమైన తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేయాలని సూచిం చారు. సమతుల ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. తద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉండొచ్చన్నారు. అనం తరం 50 మందికి బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్లు నిఖిలేష్, నవీన్, హిమబిందు, సునీత, సుజాత, పార్వతి, సతీష్, సోమశేఖర్, మహేష్, గీతిక తదితరులు పాల్గొన్నారు.